ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 340, పేజీలు : 8+16 వెల : 6.50

విశాఖ పౌరుడినవుతా: మెగాస్టార్ చిరంజీవి 2లో

12నుంచి సిఎం కెసిఆర్ జిల్లాల పర్యటన 7లో

## పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

### ముగ్గురు కార్మికులు మృతి



**హైదరాబాద్ (పటాన్‌చెరు), జనవరి 8, ప్రభాతవార్త:** మైలాన్ పరిశ్రమలోని గిడ్డంగిలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సంగారెడ్డిజిల్లా జిన్నారం మండలం లోని గడ్డపోతారం గ్రామ పరిధిలోని మైలాన్ పరిశ్రమలో చోటుచేసుకుంది. పరిశ్రమలోని గిడ్డంగిలో రామెటీరియర్ డ్రమ్ముల్లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో ముగ్గురు కార్మికులు మృతి చెందారు. మృతుల వివరాలు పశ్చిమ బెంగాల్‌కి చెందిన పరితోష్ మెహాతా (40), బీహార్‌కి చెందిన రంజిత్ కుమార్ (27), అసిస్టెంట్ మేనేజర్ లోకేశ్వరారవు (38) లు చెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని, అగ్నిమాపక సిబ్బంది మండలను అదుపులోకి తీసుకొచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక సీఐ సురేందర్‌రెడ్డి నేతృత్వంలోని పోలీసుల బృందం కేసు నమోదు చేసకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కాగా ఇలాంటి సంఘటనలు ఈ మధ్య కాలములో సర్వ సాధారణంగా మారాయని వెలుగులోకి వచ్చిన సంఘటనలే తెలుస్తున్నాయని, లోలోపల జరిగిన ఘటనల విషయాలను పరిశ్రమల యాజమాన్యాలు గాని సంబంధిత అధికారులు గాని బయటకు పోకుండా చుస్తున్నారని, ముఖ్యంగా కార్మాగార నియంత్రణ మండలి అధికారులు నిమ్మకునిరేత్తినట్లు వ్యవహారిస్తున్నరని, స్థానికులు ఆరోపిస్తున్నారు.

# ఏపిపైనే 'గులాబీ' గురి!

## సంక్రాంతి తర్వాత ఆంధ్రలో విస్తరణకు వ్యూహం



### పలువురు పెద్దలతో మంతనాలు సాగిస్తున్న సిఎం కెసిఆర్

### ఆంధ్ర వెళ్లొచ్చాకే ఢిల్లీకి?

### కరీంనగర్‌లో పర్యటించిన తోట చంద్రశేఖర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8:** సంక్రాంతి పండుగ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో గులాబీ పార్టీని విస్తరించేందుకు పావులు కదుపుతున్నట్లు సమచారం. ఈ మేరకు భారత్ రాష్ట్ర సమితి అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆ రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలైన పలువురు పెద్దలతో మంతనాలు జరుపుతున్నారు. వారు హైదరాబాద్‌కు వచ్చి సిఎం కెసిఆర్‌ను నేరుగా కలవకుండా రాష్ట్ర మంత్రులతోనూ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్‌తో మంతనాలు జరుపుతున్నారు. ఇందులో పలువురు ఇప్పటికే ప్రగతి భవన్‌కు వెళ్లి కలిసినట్లు సమాచారం. సంక్రాంతి పండుగ తర్వాతనే బిఆర్ఎస్‌లో చేరేందుకు ముందకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కనీసంగా 20 అసెంబ్లీ సీట్లు, 4,5 లోక్‌సభ సీట్లపై గులాబీ పార్టీ ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రధానంగా ఉత్తరాంధ్ర నుంచి నేతలు ఎక్కువ సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే సమయంలో విజయవాడలో బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ ఏపీ పర్యటన చేయనున్నారు.

క్రిస్టమస్ పండుగ తర్వాత డిసెంబర్ నెలాఖరు వరకు సిఎం కెసిఆర్ ఢిల్లోనే ఉండి పార్టీ విధానాల రూపకల్పనకు తుదిరూపం ఇవ్వడంతో పాటు పలువురు జాతీయ స్థాయి ప్రముఖులను పార్టీలో చేర్చుకోవడం తర్వాత మీడియా సమావేశం నిర్వహించాలని మొదట్లో నిర్ణయించుకున్నారు. అంతకు ముందు డిసెంబర్‌లో 3,4 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని నిర్దేశించుకున్నప్పటికీ బిఆర్ఎస్ కార్యక్రమాల కారణంగా దానిని రద్దు చేసుకున్నారు. ఇటీవల ఏపీలో బిఆర్ఎస్ విస్తరణ కావాలని భావించిన అధినేత, మొదట ఆ రాష్ట్రానికి తోటచంద్రశేఖర్ అనే రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని పార్టీ అధ్యక్షునిగా నియమించారు కూడా. ఏపికి చెందిన పలువురు సీనియర్ నేతలను కూడా బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. దాదాపు 8 మంది సీనియర్ నేతలు ఏపీ నుంచి బిఆర్ఎస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారని సమాచారం. సంక్రాంతి పండుగ తర్వాతే చేరేందుకు వారు ముహూర్తం నిర్ణయించుకున్నారు. ఈలోగా సిఎం కెసిఆర్ పలు జిల్లాల పర్యటనలు పూర్తి చేసుకోనున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఆయన ఏపీ పర్యటన చేయనున్నారు. అక్కడ బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. భారీ ఎత్తున సభ నిర్వహించి దేశంలో బిఆర్ఎస్ ఆవశ్యకత, ఏపీ ప్రజల సహకారంకోరుతూ ప్రసంగించనున్నారు. ముందుగా ఈ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న తర్వాతే సిఎం కెసిఆర్ ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది. పైగా ఇప్పుడు ఢిల్లీలో బాగా చలి ఉండటం వల్ల ఆయన పర్యటన వాయిదా వేసుకున్నారని సమాచారం. ≫2



ఆదివారం హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కళ్యాణ్

### జిఓ-1పై టిడిపి-జనసేన

## ఉమ్మడి పోరాటం

### ఏపిలో ఆ చీకటి జిఒను ఉపసంహరించే దాకా ఉద్యమం

### జగన్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై కేంద్ర జోక్యం కోరుతాం

### హైదరాబాద్‌లో చంద్రబాబుతో పవన్ భేటీ

### కుప్పం అంశంపై బాబుకు పవన్ సంఘీభావం

### నేడో, రేపో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించే అవకాశం

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ను విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది చీకటి జీవో అని,దీనిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న విపక్షాలు పోరాటానికి సన్నద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం టిడిసి అధినేత నారా చంద్రబాబు నాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో టిడిపి అధినేత నివాసంలో ఈ సమావేశం జరిగింది. సుమారు రెండున్నర గంటల పాటు వీరిద్దరి భేటీ కొనసాగింది. ఇటీవల కుప్పంలో జరిగిన ఘటనల దృష్ట్యా చంద్రబాబుకు ఆయన కలుసుకున్న పవన్ సంఘీభావం తెలిపారు.ఏపీలోని తాజా రాజకీయ పరిణామాలపై వీరిద్దరూ చర్చించుకున్నారు అనంతరం చంద్రబాబు,పవన్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ఏపీ సీఎం జగన్ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని ≫2

# పట్టణ నిధులివ్వండి



### వచ్చే బడ్జెట్‌లో కేటాయింపులు భారీగా పెంచాలి

### కేంద్రాన్ని కోరిన మున్సిపల్ మంత్రి కెటిఆర్

### ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటిస్తేనే పట్టణాలకు పురోగతి

### రాష్ట్రంలో 142కు పెరిగిన పురపాలికలు

### ఆరోసారి అత్యుత్తమ నగరమైన హైదరాబాద్

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణలోని పట్టణాల అభివృద్ధి కోసం రానున్న బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించాలని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని ఇతర పట్టణాల అభివృద్ధికి సహకరించాలని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాని కోరామని తెలిపారు. ప్రతిపాదనలు పంపిన ప్రతిసారి నిరాశే ఎదురవుతుందన్నారు. పట్టణాల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాఇనిక తోడ్పాడు అందించేందుకు వచ్చే బడ్జెట్‌లో అయినా సరిపోయే అన్ని నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. హైదరాబాద్, వరంగల్ ఇతర పురపాలికల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక నిధులు ఇవ్వడమే లేదంటే హైదరాబాద్, వరంగల్ లాంటి పట్టణాలకు ఒక ప్రత్యేక ప్యాకేజీ అయినా కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రానికి ఉన్న వివక్షతతోనే కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు అదనంగా ఒక్క రూపాయి కూడా రాలేదని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొండి చేయి చూపినా కూడా పురపాలికలతో పాటు అన్ని రంగాల్లోనూ తెలంగాణ రాష్ట్ర అద్భుతమైన ప్రగతి ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. ఎంతో ముందు చూపు దూరదృష్టితో ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకుని వచ్చినా పాలనసంస్కరణలు, విప్లవాత్మకకార్యక్రమాలతో రాష్ట్రంలోని పట్టణాలన్నీ సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయనడానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అవార్డులు, రివార్డులే నిదర్శనం అన్నారు. తాజా ప్రభుత్వ అవార్డులతో ఇప్పటికైనా తమ ప్రభుత్వ పనితీరును మోడి సర్కార్ గుర్తించిందన్న ఆశాభావంతో మరిన్ని నిధులు కేటాయిస్తారన్న నమ్మకంతో ఈ లేఖ రాస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. 47శాతం రాష్ట్ర జనాభా పట్టణాల్లో నివసిస్తున్న నేపథ్యంలో అన్ని రంగాల్లో వాటిని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని కెటిఆర్ అన్నారు. ఇందుకోసం నూతన మున్సిపాలిటీ చట్టం, నూతన భవన నిర్మాణ అనుమతులు చట్టం, ప్రతి పట్టణం ఖచ్చితంగా ఖర్చు చేయాల్సిన 10శాతం గ్రీన్ బడ్జెట్, టిఎస్‌బిపాస్ వంటి విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న 68 పురపాలకిలను 142కు పెంచుకున్న విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. పట్టణాల అభివృద్ధికి ముఖ్యంగా హైదరాబాద్ నగర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను శీఘ్రగతిన అమలు చేయడం కోసం పరిపాలన పరమైన ఏర్పాట్లను సైతం చేసుకున్న విషయాన్ని లేఖలో కెటిఆర్ గుర్తుచేశారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం, వ్యూహాత్మక నాలా అభివృద్ధి ప్రాజెక్టు, కాంప్రహెన్సీవ్ రోడ్ మెయింటనెన్స్, హదరాబాద్ ≫2



### పట్టణాభివృద్ధికి భారీగా నిధులు

### వివరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** దేశంలో వేగంగా పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా దేవవ్యాప్తంగా ఉన్న పట్టణాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, వాఇని పట్టణ జీవనానికి అనుకూలంగా తయారు చేయాలని సంకల్పించిన ప్రధాని జూన్ 25, 2019లో స్మార్ట్ సిటీస్ మిషన్, అటల్ మిషన్ ఫర్ రెజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్‌మేషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ వంటి ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. స్మార్ట్ మిషన్‌లో దేశ వ్యాప్తంగా 100 నగరాలను ఎంపిక చేస్తే తెలంగాణ నుంచి వరంగల్, కరీంనగర్‌ను ఎంపిక చేసినట్లు రెండు పట్టణాలకు రూ.1000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

అయితే ఈ నిధుల విషయంలో ≫2



ప్రమాదంలో నుజ్జునుజ్జైన వాహనం

### డివైడర్‌ను ఢీకొన్న ఇన్నోవా

### హైదరాబాద్- విజయవాడ జాతీయరహదారిపై ఘోర ప్రమాదం

### ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

**కట్టంగూర్, జనవరి 8 ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (65)పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెంది మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే జాతీయరహదారిపై ఆదివారం తెల్లవారు ≫2

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రక్షాళన?



### 11న హైదరాబాద్‌కు రానున్న మాణిక్ ఠాక్రే

### అంతర్గత కుమ్ములాటలతో రచ్చకెక్కిన పిసిసి

### కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జి ముందు అనేక సవాళ్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8:** కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా నియమితులైన మాణిక్‌రావు ఠాక్రే ఈ నెల 11న హైదరాబాద్‌కు రానున్నారు. మేరకు షెడ్యూల్ ఖరారైంది. తెలంగాణ కాంగ్రెస్‌లోని పరిస్థితులపై దృష్టి సారించిన ఆ పార్టీ అధిష్ఠానం ఇటీవల తెలంగాణకు పార్టీ ఇన్‌చార్జీగా ఉన్న మాణిక్యం ఠాగూర్‌ను పక్కన పెట్టింది. ఆయన స్థానంలో మహారాష్ట్రకు చెందిన మాణిక్‌రావు ఠాక్రేను నియమించింది. ఈ నేపథ్యంలో ఆయన తొలిసారిగా తెలంగాణకు రానున్నారు. ఇక పార్టీలోన తాజా పరిస్థితులపై ఆయన దృష్టి పెట్టనున్నారు. జనవరి11న రాష్ట్రానికి రానున్న ఆయన రెండు రోజుల పాటు ఇక్కడే మకాం వేస్తారని కాంగ్రెస్ వర్గాలు ధృవీకరించాయి. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు ఆయన గాంధీభవన్‌కు చేరుకుంటారు. ఎఐసిసిఇన్‌చార్జి కార్యదర్శులు,పీసీసీ అధ్యక్షుడు,సిఎల్పీ నేత, సీనియర్ నాయకులు,కార్యనిర్వాహక అధ్యక్షులతో విడివిడిగా భేటీ అవుతారు. మధ్యాహ్నం తర్వాత వరుసగాజరిగే రాజకీయవ్యవహారాల కమిటీ(పిఏసీ) పిసిసి ఎగ్జిక్యూటీవ్ కమిటీ(పీఈసీ),పీసిసి ఆఫీస్ బేరర్స్ సమావేశాల్లో పాల్గొంటారు. ఇక రెండోరోజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, సెల్స్,డిపార్ట్‌మెంట్ల అధ్యక్షులతో భేటీ అవుతారు. అదే రోజు మధ్యాహ్నం ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు. ఠాక్రే హైదరాబాద్ రాక ముందే ఢిల్లీలో ఎఐసిసి ముఖ్యనేతలతో సమావేశం కావడంతో పాటు దిగ్విజయ్‌సిర్ నివేదికను అధ్యయనం చేసి ఇక్కడి పరిస్థితులపై స్పష్టమైన విధానంతో వస్తారని తెలుస్తోంది.

గత కొంతకాలంగా అంతర్గత కుమ్ములాటలతో తెలంగాణ కాంగ్రెస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. సీనియర్లు,జూనియర్లు అనటమే కాదు, ఏకంగా సేవ్ కాంగ్రెస్ అనే నినాదం ఇచ్చేవరకు పరిస్థితులు మారాయి. ఇంతలోనే ఢిల్లీ నుంచి దిగ్విజయ్ సింగ్ వచ్చినప్పటికీ పరిస్థితిలో పెద్దమార్పులు లేనట్లే కనిపించింది. పార్టీ శిక్షణా తరగతులకు కూడా సీనియర్లు అంతా డుమ్మా కొట్టారు. ఇదిలా ఉండగానే ఢిల్లీ హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. టిపిసిసి ఇన్‌చార్జీ బాధ్యతల నుంచి మాణిక్యం ఠాగూర్‌ను తప్పించింది. ఆయన స్థానంలో మహారాష్ట్రకు చెందిన ఠాక్రేను రంగంలోకి దింపింది. ఈ పరిణామంతో తెలంగాణ కాంగ్రెస్‌లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఇక కొత్తగా వచ్చిన ఠాక్రే ముందు అనేక సవాళ్ల ఉన్నాయి. ≫2



ఆదివారం హర్యానాలోని కురుక్షేత్రలో జరిగిన రాహుల్ జోడోయాత్రలో పాల్గొన్న రిటైర్డ్ ఆర్మీ అధికారులు

### హిందీ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఖాయం

### జోడోయాత్రలో కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ

**కర్నాల్, జనవరి 8:** భారత్‌జోడోయాత్రకు ఉత్తరాదిరాష్ట్రాల్లో మంచి స్పందన కనిపించిందని, దక్షిణాదికంటే ఉత్తరాదిలో వెల్లువలాయాత్రకు తరలివచ్చారని పార్టీ ఈ ప్రాంతాల్లో రానున్న రోజుల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలదని ధీమా వ్యక్తంచేసారు. ప్రతిచోటాకూడా అంచనాలకు మించి ఆదరణ లభించిందని ఆయన పేర్కొన్నారు. హర్యానాలోని కురుక్షేత్రలో మాట్లాడుతూ ప్రజలు భయం, విద్వేషం, ≫2

# మద్యపానం, మాదకద్రవ్యాలు.. చిత్తవుతున్న యువత

- అనేక విభాగాలున్నా మత్తు వదల్చడానికి కానరాని చర్యలు
- వరుస ఘటనలు వెలుగుచూస్తున్నా చలనంలేని అధికారులు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మద్యపానం, మాదకద్రవ్యాలు యువతను నిర్వీర్యం చేస్తోంది. నిన్నమొన్నటి వరకు హైదరాబాద్ వరకే పరిమిత మైన ఈ విష సంస్కృతి నేడు గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకడంతో భవిష్యత్తులో కుటుంబ బాధ్యతలను మోయాల్సి న యువత చిన్న వయస్సులోనే మత్తుకుబానిస లుగా మారుతూ ఓవైపు సమాజానికి చేటు చేస్తూ మరోవైపు నేరగాళ్లుగా మారుతున్నారు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలు పటు బడు తున్న ఘటనలు వెలుగు చూస్తూనే వున్నాయంటే డ్రగ్స్ మాఫియా ఎంత బలంగా వుందో ఊహించుకోవచ్చు. మాదకద్రవా ్యల విషయం ఇలావుంచితే మద్యపా నం కూ డా రాష్ట్ర వ్యాప్తంగా యువతను పెడదోవ పట్టేలా చేస్తోందని చెప్పాలి. మద్యం దుకాణాలతో పాటు 24 గంటలు తెరిచి వుండే బెల్టు దుకాణాలు యువతను మందుబాబులుగా మారుస్తూ వారిని తాగుబోతులుగా తయారు చేయసాగింది. డ్రగ్స్ మాఫియాపై ఓవైపు పోలీసులు, మరోవైపు అబ్కారీ విభాగం అధికారులు దాడులు చేస్తున్నా ఇంకోవైపు కేంద్ర విభాగాలు దాడుల పరంపర కొనసాగిస్తున్నా స్మగ్లర్ల బలమైన నెట్‌వర్క్ వల్ల ఆశించిన స్థాయిలో ఫలితాలు వుండడంలేదు.



ఏ దేశానికైనా ఏ ప్రాంతానికైనా యువతే ఆయువు పట్టు అనేది అందరికి తెలిసిందే. యువత అంటే దేశానికి అతిపెద్ద వనరు అనేది అందరు చెప్పుకుంటారు. అయి తే అనేకానేక కారణాల వల్ల దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో మెజారిటీ యువత మద్య పానానికి, మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడుతూ తమ అమూల్యమైన జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల విషయం ఎలావున్నా తెలంగాణలో గడచిన కొన్నేళ్లుగా యువత ఓ వైపు మద్య పానం ఇంకోవైపు మాదకద్రవ్యాల వాడకంతో చెడుమార్గాల పాలవుతున్నారు. దీనివల్ల అనేక మంది యువకులు నేరగాళ్లుగా మారుతూ జైళ్ల పాలవు తుండగా వీరిని నమ్ముకున్న కు టుంబాలు వీధులపాలవుతున్నాయి. యువత పెడదోవ పట్టడానికి కారణమవుతున్న మాదకద్రవ్యాల గురించి పరిశీలిస్తే...మొదట గంజాయితో మొదలై ఆ తరువాత ఇ తర మాదకద్రవ్యాల వైపు సాగుతోంది. మత్తు పదార్థాలను స్మగ్లర్లు నేరుగా హోం డెలివరీ చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. నాలుగేళ్ల క్రితం వరకు డ్రగ్స్ స్మగ్లింగ్‌లో పె ద్దగా కేసులు లేని హైదరాబాద్‌లో కెల్విన్, కమింగా ముఠా అరాచకాల తరువాత వరుసగా మాదకద్రవ్యాల కేసులు రట్టవుతూనే వున్నాయి. ఇదే సమయంలో గంజాయి స్మగ్లింగ్ కూడా వేగంగా విస్తరించడం ఆందోళన కలిగించే పరిణామంగా చెప్పాలి. దేశంలోకి మాదకద్రవ్యాల స్మగ్లింగ్ అనేక రకాలుగా జరుగుతున్నా వీటిని పూర్తిగా అరిక ట్టడంలో సర్కారీ విభాగాలు విఫలమవడం స్మగ్లర్లకు అందివచ్చిన ఊతంగా చెప్పాలి. ఇటీవల కాలంలో అనేక మంది ఆఫ్రికన్లు ఇండియాలో డ్రగ్స్ మాఫియాకు డాన్‌లు గా మారడం మరో మలుపు.

ఇండియాలోకి విదేశాల నుంచి మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ అనేక మార్గాల్లో అవుతున్నా వీటిని పసిగట్టడంలో ఆయా విభాగాలు వైఫల్యం చెం దడం వెనుక అవినీతి కూడా ఎక్కువగా వుందన్న ఆరోపణలు వున్నాయి. ఇటీవల కాలంలో ఆన్‌లైన్‌లో డార్క్ వెబ్ సైట్ ద్వారా డ్రగ్స్‌ను ఇంటి నుంచే ఆర్డర్ చేసుకునే అవకాశం వుండడంతో స్మగ్లర్లకు మరింత సులభంగా మాదక ద్రవ్యాలను సరఫరా చేసే అవకాశం లభించింది. ఇక మాదకద్రవ్యాల స్మగ్లింగ్ నిరోధకానికి రాష్ట్రాలకు ప్రత్యే కంగా విభాగం లేక పోవడం, అత్తెసరు సిబ్బందితో కూనాలిల్లుతున్న అబ్కారీ శాఖ, శాంతి భద్రతలు, నేరాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, విఐపిల బందోబస్తుతోనే కాలం పూర్తవుతున్న పోలీసులకు డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టడం తలకు మించిన భారంగా మారుతోంది. ఇదే సమయంలో డ్రగ్స్ స్మగ్లింగ్‌లో కేంద్ర, రాష్ట్రాల పరిధుల్లోని విభాగాల మధ్య సమన్వయం లేక పోవడంతో పాటు అనేకచోట్ల వున్న అవినీతి మాదకద్రవ్యాల డాన్‌లకు పెద్ద వరంగా మారింది.

### గంజాయి మత్తులో జోగుతున్న యువత.. నిన్నటి గుడుండా డెన్‌లే నేటి గంజాయి అడ్డాలు

ఇదిలావుండగా రాష్ట్రంలో ఓవైపు డ్రగ్స్ మాఫియా రెచ్చిపోతుంటే మరోవైపు హైదరాబాద్‌తో పాటు అనేక పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు గంజాయి మాఫియాకు సురక్షిత స్థావరాలుగా మారుతున్నాయి. ఇటీవల కాలంలో హైదరాబాద్‌తో పాటు వరంగల్, ఖమ్మం సహా మరికొన్ని ప్రాంతాలలోని గంజాయి స్మగ్లర్లు వరుసగా పట్టుబడుతుండడం కలకలం రేపడం తెలిసిందే. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి విక్రయాలు భారీగా పెరిగి పోవడం అన్ని వర్గాలను ఆందోళనకు గురిచేయసాగింది. ఇ దివరకు గుడుంబా మహమ్మారి యువతతో పాటు మధ్య తరగతి ప్రజలను పాడు చేయగా ఇప్పుడు ఆ స్థానాన్ని గంజాయి ఆక్రమించింది.

గతంలో నిన్నటి గుడుంబా అడ్డాలుగా వున్న తాండాలు, పట్టణ ప్రాంతాలలోని కొన్ని స్థావరాలు నేడు గంజాయి స్మగ్లర్ల కార్యకలాపాలకు కేరాఫ్‌గా మారడం గమనార్హం. దశాబ్దాల పాటు కొనసా గిన గుడుంబా వేలాది మందిని బలికొనగా దీనిని దాదాపు నివారించడంలో విజయం సాధించిన అబ్కారీ, పోలీసు విభాగాలు ఇప్పుడు ఇదే గంజాయి విషయంలో ఉ క్కుపాదం మోపలేక పోవడం చెప్పుకోదగ్గ అంశం. గంజాయితో పాటు ఇటీవల కొత్తగా వచ్చిన గంజాయి నూనె రోడ్డు, రైలు మార్గాలలో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకు ముఖ్యంగా హైదరాబాద్‌కు ఎక్కువగా రవాణా అవుతోంది. గంజాయి, గంజాయి నూనెను తరలించేందుకు ఇక్కడి స్మగ్లర్లు తరచూ ఎపికి వెళుతున్నారు. వీరంతా గతంలో గుడుంబా వ్యాపారం చేసిన వారు లేదా గుడుంబా డెన్‌లకు డాన్‌లుగా వున్న వారే కావడం గమనార్హం. ఇదే సమయంలో కొత్తవారు కూడా ఇందులో పాలు పంచు కుంటున్నారు. నగరంలోని ధూల్‌పేట్, నానక్‌రాంగూడ, విద్యానగర్, కాటేదాన్‌తో పాటు అన్ని పారిశ్రామిక వాడలతో పాటు భవిష్యత్ ఐటి నగరంగా పేరొందిన వరం గల్, ఇతర నగరాలలో గల చాలా కాలేజీల ప్రాంగణాలలో గంజాయి విక్రయాలు ఇటీవల కాలంలో చాలా వరకు పెరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. నిత్యావసరాల వస్తువుల మధ్య గంజాయిని చక్కగా ప్యాకింగ్ చేసి హైదరాబాద్‌కు తరలిస్తూ అనంతరం దీనిని ఇతర ప్రాంతాలకు పంపుతున్నారు.

## సర్పంచ్‌ల సమస్యలపై నేడు ఇందిరాపార్క్ వద్ద కాంగ్రెస్ ధర్నా

### సర్పంచులంతా తరలి రావాలి: పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సర్పంచుల సమస్యలపై కాంగ్రెస్ చేపట్టిన నిరసనను సిఎం కెసిఆర్ పోలీసులతో అడ్డుకున్నారని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అయితే హైకోర్టు అనుమతితో సోమవారం ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నాకు సర్పంచ్‌లు తరలిరావాలని రేవంత్ పిలుపునిచ్చారు. సర్పంచుల హక్కుల కోసం నిరసనగళం వినిపిద్దామని చెప్పారు. ప్రభుత్వం దిగివచ్చేలా పోరాటం చేద్దామని ట్వీట్ చేశారు. తెలంగాణ సర్పంచుల నిధులు, విధులు వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ధర్నాచౌక్, ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపడుతున్నట్లు రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిలు పాల్గొననున్నట్లు తెలిపారు.

## చైల్డ్ కానిస్టేబుల్‌గా ఐదేళ్ల చిన్నారి నియామకం!



**నయారాయ్‌పూర్, జనవరి 8:** ఛత్తీస్‌ఘర్‌ప్రభుత్వం ఐదేళ్ల చిన్నారిని కానిస్టేబుల్‌గా నియమించింది. ప్రత్యేక నియామకం కింద చిన్నారిని చైల్డ్‌కానిస్టేబుల్‌గా నియమించింది. బాలుడి తండ్రి అకాలమరణం చెందడంతో కారుణ్యనియామకం కింద బాలుడికి ఉద్యోగం ఇచ్చినట్లు పోలీస్ శాఖ తెలిపింది. చిన్నారికి 18 సంవత్సరాలునిండిన తర్వాత పూర్తిస్థాయి కానిస్టేబుల్‌గా నియమితులవుతారని ఉన్నతాధికారులు తెలిపారు. సూరజ్‌పూర్‌జిల్లాకి చెందిన హరిప్రసాద్ కొరియాజిల్లాలోని ఓపోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చేసేవాడు. ఈక్రమంలో కొన్నిరోజులు క్రితం డ్యూటీలో ఉండగానే ఆయన మరణించాడు. వెంటనే కారుణ్య నియమాకం కింద వారికుటుంబంలో ఒకరికి పోలీస్‌శాఖలో పోస్టింగ్ ఇవ్వాలని సుర్గుజా రేంజ్ ఐజి రామ్‌గోపాల్‌గార్గ్ కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీచేసారు. దీనితో సూరజ్‌పూర్‌ఎస్పీ రామకృష్ణసాహు నియామక ప్రక్రియను పూర్తిచేసారు. దీనితో హారేంద్రసింగ్ పంక్రాకు చైల్డ్‌కానిస్టేబుల్‌గాపోస్టింగ్ ఇచ్చారు. తల్లి సమక్షంలో చైల్డ్‌కానిస్టేబుల్‌గా హారేంద్రసింగ్ పంక్రా నియామకపత్రం అందుకున్నారు.

# బలహీన వర్గాలకు విద్యను దూరం చేసేందుకు సర్కారు కుట్ర

- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల
- బిసి విద్యార్థి, యువజనుల పోరుయాత్ర ముగింపు సభ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 8, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, అటువంటి కుట్రలకు స్వస్థిపలకాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హితవు పలికారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీసీ విద్యార్థి, యువజనుల పోరుయాత్ర ముగింపు బహిరంగ సభ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సభనుద్దేసించి జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చదువుకోసం, సామాజిక న్యాయసాధన కోసం గత నెల 2 న పాలమూరు నుండి ప్రారంభమయిన బీసీ విద్యార్థి, యువజనుల పోరుయాత్ర 33 జిల్లాలు, 80 నియోజకవర్గాలలో 36 రోజుల పాటు కొనసాగి, ఈరోజుకు హైదరాబాద్ చేరుకుని ముగింపు సభ ఏర్పాటు చేసుకోవటం జరిగిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్స రాలు గడిచినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన హామీలు అమలుకు నోచుకోలేదని ధ్వజమెత్తారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఫీరియంబర్స్‌మెంట్ లేదని, మెస్‌చార్జీలు పెంచలేదని, శిధిలావస్థలో ఉన్న సంక్షేమ భవనాలను పట్టించుకోకుండా సచివాలయం, టీఆర్‌ఎస్ ఆఫీసులకు మాత్రం నూతన భవనాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య ఏమయ్యిందని, సంక్షేమ హాస్టల్స్‌లో మిలట్రీ భోజనం పెట్టిస్తానని చెప్పిన మాటలు ఎటుపోయాయని ప్రశ్నించారు. విద్యను వ్యాపారం చేశారని, బీసీలకు న్యాయం చేయమంటే బర్రెలు, గొర్రెలు ఇచ్చి విద్యకు దూరం చేస్తున్నారరని విమర్శించారు. మా విద్యార్థులు బలిదానాలు చేసింది జ్ఞాన తెలంగాణ కోసమే కానీ బర్రెలు, గొర్రెల కోసం కాదని గుర్తుచేశారు. రాష్ట్రంలో అధికశాతం ఉన్న మేము రాష్ట్ర ఖజానాకు మా చెమటోడ్చి, పన్నులు కడుతూ ఉంటే మమ్మల్నే బిచ్చగాళ్ల క్రింద చూస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే బీసీ బందు ప్రకటించాలని, స్కాలర్‌షిప్స్ పెంచాలని, పెంచిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4,750 ప్రభుత్వ పాఠశాలలు మూసివేసి, బార్లు తెరిచారని, యూనివర్సిటీలు మూసివేసి, వైన్ షాపులు పెంచారని ధ్వజమెత్తారు. అరశాతం లేనివాడు తెలంగాణాను పదిసంవత్సరాలు పరిపాలించి, ఈ రోజు ఢిల్లీని పరిపాలిస్తానని పోతూ ఉంటే ఈ రోజు 60 శాతం ఉన్న బీసీలు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, అగ్రకుల పేదలను కలుపుకుని ముఖ్యమంత్రి పీఠం సాధించేందుకు నడుం బిగించాలని అన్నారు. 2023లో ఓటు మనదే, ముఖ్యమంత్రి పీఠం మనదే అనే నినాదంతో ముందుకు కదులుదామని అన్నారు. ఇక దొరల ప్రభుత్వానికి గోరీ కట్టే సమయం వచ్చిందని, బడుగు బలహీన వర్గాలంతా ఏకమై రాజకీయాలను శాసిద్దామని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, వివిధ జిల్లాల నాయకులు బైరి రవికృష్ణగౌడ్, అకినేని ప్రసాద్, శివరాములు, చలమల నర్సింహా, వేణుగౌడ్, బత్తిని మధు, రమేష్, మహిళా నాయకులు తారకేశ్వరి, గౌతమి, సమత యాదవ్, దేవిక, బీసీ యువజన సంఘం నాయకులు ఆంజనేయులు యాదవ్, కొత్త నర్సింహస్వామి, మహేష్‌గౌడ్, మధు, భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.




పోరుయాత్ర ముగింపు సభలో అభివాదం చేస్తున్న వివిధ బిసి సంఘాల నేతలు

# ప్రజాస్వామ్యంలో చట్టాల అమలే శిరోధార్యం కావాలి

- లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ్
- నీటిపారుదల ప్రాజెక్టు నిర్వాసితులతో ముఖాముఖి




ప్రసంగిస్తున్న లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణ్, చిత్రంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ కూడా ఉన్నారు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 8, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో చట్టాలు అమలు చేయ డమే ప్రభుత్వాలకు శిరోధార్యం కావాలని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో లోక్‌సత్తా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన 'భూ నిర్వాసితులతో ముఖాముఖి' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు, స్థలాలు కోల్పోయిన బాధితులను ఉద్దేశించి జయప్రకాశ్‌నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు, అధికారులు చట్టాలను అమలు చేయకుండా ఉల్లం ఘించడం నేర సమానమని అన్నారు. నీటిపారుదల రంగానికి సంబంధించి ఏ ప్రాజెక్టు కోసమైతే భూమిని సేకరిస్తారో ఆ ప్రయజనం కోసం భూమిని వినియో గించుకోలేకపోతే ఆ భూమిని ఆ రైతులకే తిరిగి ఇవ్వాలని, ఇందుకు అడ్డుచెప్పరాదని పేర్కొన్నారు. చిత్తశుద్ధితో రైతులకు న్యాయం అందించడం కోసం ప్రజాసంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి ఎకరం కావాల్సి ఉంటే రెండు ఎకరాలు సేకరించి అవసరానికి పోను మిగతా ఎకరం అభివృద్ధి పరిచి భూనిర్వాసితులకు అందజేయాలని జేపీ సూచించారు. ఒక ప్రభుత్వం చట్టబద్ధంగా ఎన్నికైన తర్వాత ప్రజల మద్దతు పొందాక నిర్ణయించే అధికారం ఉన్నా కూడా విమర్శించవచ్చు కాని మార్చలేమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడే పరిస్థితిలేదు, అయిపోయింది, లక్షన్నర కోట్లతో కాళేశ్వరం పనులు ప్రారంభిస్తే నేడు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే నిధులు వినియోగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులపై ప్రజలకు ఆమోదయోగ్య చర్చ జరగాలని అన్నారు. చట్టాలు అమలు చేయడంలో అధికారులు చట్టాలను ఉల్లంఘించకుండా పటిష్టంగా అమలు బాధ్యత అధికా రులదేనని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని కాళేశ్వరం, ప్రాణహిత చేవేళ్ల, అనంతగిరి, గౌరవెల్లి తదితర నీటిపారుదల ప్రాజెక్టుల కింద భూము లు, ఇళ్లు, ఉపాధి కోల్పోయిన నిర్వాసితులు పాల్గొన్నారు. తుమ్మనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జయప్రకాశ్‌నారాయణ సూచనల మేరకు రాష్ట్రంలోని భూనిర్వాసితుల సమస్యలు-పరిష్కారాలపై 'అధ్యయన కమిటీ' ఏర్పాటు చేస్తు న్నట్లు వివరించారు. సభ్యులుగా హయాతుద్దీన్, నర్సింహారెడ్డి, బద్దం రాజిరెడ్డి, మారుతిరావు, రాజగోపాల్ రావు ఉంటారని ఆయన తెలిపారు. కా ర్యక్రమంలో లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందిపేట రవీందర్, తీగాల పల్లి రంగాచారి, కారుమంచి శివ రామకృష్ణ, వంగాల రంగాచారి, వీరేశ్, మహేందర్, మల్లన్నసాగర్, అంతగిరి, గౌరెల్లి, రంగనాయక సాగర్, కొండ పోచమ్మ, దేవాదుల, దిండి, జాతీయ రహదారుల బాధితులు భూమయ్య, దుర్గారెడ్డి, శ్రీనివాసు, గడీల రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాలాకోట్ సెక్టార్‌లో ఇద్దరు ఉగ్రవాదుల కాల్చివేత

**జమ్ము, డిసెంబరు 8:** పాకిస్థాన్ సరిహద్దువెంబడి జమ్ముకాశ్మీర్‌లోని బాలాకోట్ సెక్టార్‌లోభారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తున్న ఇద్దరు మిలిటెంట్లను భారత సైన్యం మట్టుబెట్టింది. బాలాకోట్ సెక్టార్‌లో ఈసంఘటన చోటుచేసుకుంది. దీనితో ఆప్రాంతం మొత్తం ముమ్మరంగా గాలింపుచర్యలుచేపట్టారు. 7.45 గంటలకు రాత్రివేళ భారత ఆర్మీ సరిహద్దు కంచెవద్ద బాలాకోట్‌సెక్టార్‌లో గస్తీ తిరుగుతున్న తరుణంలో అనుమానాస్పద కదలికలు ఉన్నట్లు గుర్తించారు. వెనువెంటనే హెచ్చరించి కాల్పులుజరపడంతో ఇద్దరు ఉగ్రవాదులుమరణించారు. ఈప్రాంతం మొత్తం ఇపుడు గాలింపుచర్యలను ముమ్మరంచేసినట్లు అదికారులు తెలిపారు. రెండు ఎకె అసాల్ట్ రైఫిల్స్, శక్తివంతమైన పేలుడు సామగ్రి, భారీ ఎత్తున ఆయుధసామగ్రిని కూడా ఈప్రాంతంలో వీరినుంచి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. మృతులు ఏప్రాంతానికి చెందినవారన్నది తెలియాల్సి ఉంది. రాజౌరి జిల్లాలోని ధాంగ్రి ప్రనాంతంలో ఉగ్రవాదులు దాడులుచేసి ఏడుగురు పౌరులు, 14 మంది ఇతరులను గాయపరిచిన సంఘటన జరిగిన తర్వాత ఈప్రాంతంలో గస్తీని ముమ్మరంచేసారు. ఇపుడు సమీపంలోనే పూంచ్‌సెక్టార్, బాలాకోట్‌సెక్టార్లలో కదలికలు గుర్తించడంతో అప్రమత్తం అయి ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

## మైదుకూరు మున్సిపాలిటీకి 42.66 కోట్ల నిధులు

**రాజంపేట అర్బన్, జనవరి 8 ప్రభాతవార్త :** మైదు కూరు నియోజకవర్గానికి నిధులు పోటెత్తుతు న్నాయి. ప్రధానంగా మున్సిపాలిటికి భారీగా నిధులు మంజూరవుతున్నాయి. మరోవైపు ఇతర పథకాల ద్వారా కూడ నిధులు మంజూరు అవుతు న్నాయి. మైదుకూరు మున్సిపాలిటిలో తారురోడ్ల నిర్మించేందుకు 19.10 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అనంతపురం ఎస్ఇ టెండర్లను కూడ ఆహ్వానించారు. ఈనెల 24నాటికి టెండర్ల ప్రక్రియ కూడ పూర్తి కానుంది. దీంతో మున్సిపాలిటిలో రోడ్ల సమస్య దాదాపు తీరనుంది.

అలాగే మున్సిపాలిటి పరిధిలో ప్రధాన వరదనీటి కాలువలు నిర్మించేం దుకు కూడ మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ నిర్ణయిం చింది. 15.70 కోట్ల వ్యయంతో మున్సిపాలిటి పరిధిలో వరదనీటి కాలువలను నిర్మిస్తారు. ఎంత వర్షం వచ్చినా సమస్య లేకుండా పట్టణంలోకి వరదనీరు రాకుండా పోతుంది. ఫలితంగా ప్రజలకు అటు డ్రైనేజి ఇటు భారీవర్షాలు పడినప్పుడు సమస్య లేకుండా పోతుంది. ఇందుకు సంబంధిం చిన టెండర్ల ప్రక్రియ దాదాపు పూర్తయ్యింది. మరోవైపు మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె చెరువులకు తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి నీఇని మళ్లించేందుకు ఎత్తిపోతల పథకాలు మంజూరయ్యాయి. ముదిరెడ్డిపల్లె చెరువుకు 12.50 ఎంసిఎఫ్‌టి నిధులను తెలుగు గంగ ప్రధాన కాలువ నుంచి నీటిని ఎత్తిపోస్తారు. అలాగే తిప్పిరెడ్డిపల్లె(గోడేరు చెరువు)కు 23.210 ఎంసి ఎఫ్‌టి నీటిని నింపేందుకు తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి నీటిని ఎత్తిపోస్తారు. ఈ రెండు చెరువులకు ఎత్తిపోతల పథకాల కోసం 5.86 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు జల వనరులశాఖ టెండర్లను కూడ ఆహ్వానించింది. 2, 3 రోజుల్లో టెండర్ల ప్రక్రియ కూడ జలవనరుల శాఖ పూర్తి చేయనుంది.

## సెనెగల్‌లో రెండు బస్సులు ఢీ

### 38 మంది మృతి

### 87 మందికి తీవ్రగాయాలు

**డాకర్ (సెనెగల్), జనవరి 8:** మధ్యసెనెగల్‌లోని కాఫ్రైన్‌నగరంలో రెండు బస్సులు ఢీకొన్న సంఘటనలో కనీసం 38 మంది చనిపోయారు. మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘోరప్రమాదంపై దేశ అధ్యక్షుడు మాకీసాల్ మూడురోజులపాటు జాతీయ సంతాపదినాలను ప్రనకటించారు. ఈ బస్సులప్రమాదంలో సుమారు 40 మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నామని, మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారని, ఈరోడ్డుప్రమాదం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ చీక్ డీంగ్‌మాట్లాడుతూ ఈ ప్రమాదం ప్రభుత్వరవాణా బస్సు ప్రయాణీకులను తీసుకునివెళుతున్నదని, టైర్‌పేలిపోవడంతో ఈ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొన్నదన్నారు. పశ్చిమాఫ్రికాదేశం సెనెగల్ ఫైర్‌బ్రిగేడ్ కల్నల్ చీక్‌ఫాల్‌మాట్లాడుతూ 38 మంది చనిపోయారని, 87 మందికి తీవ్ర గాయాలయినట్లు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం 3.15 గంటలకు ఈప్రమాదంజరిగింది. దెబ్బతిన్న బస్సులను అక్కడినుంచి తరలించి



ట్రాఫిక్‌నుపునరుద్ధరించినట్లు తెలిపారు. సెనెగల్‌లో రోడ్డుప్రమాదాలు సర్వసాధారణం. డ్రైవర్ల క్రమశిక్షణారాహిత్యమే వీటికి ఎక్కువకారణం. మరికొన్ని చోట్ల రోడ్ల మరమ్మతులులేక అధ్వాన్నంగా ఉండటం కూడా వాహనాలను ప్రమాదాలకు గురిచేస్తోంది. ఇటీవలికాలంలోజరిగిన రోడ్డుప్రమాదాల్లో తొలిసారి ఎక్కువమంది చనిపోయారని ప్రభుత్వంప్రకటించింది. 2020 అక్టోబరులో ఒక బస్సు శీతల వాహనం లారీని పశ్చిమ సెనెగల్‌లో ఢీకొనడంతో 16 మంది చనిపోగా 15 మంది గాయపడ్డారు. ఈబస్సులో 60 సీట్ల సామర్థ్యంతో ఉంది. మౌరిటేనియాసరిహద్దుల్లో ఉన్న రోస్సో నగరానికి వెళుతున్న సమయంలో ఈప్రమాదంజరిగింది. ఈట్రక్కు చేపలను డాకర్ నగరానికి రవాణాచేస్తోందని బస్సుఢీకొనడంతో మృతులసంఖ్యపెరిగిందని అప్పట్లో సంచలన వార్తలు వెలువడ్డాయి.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), జనవరి 8, ప్రభాతవార్త:** జెఎన్‌టీయూ మెట్రోస్టేషన్ కింద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కాలిపోయింది. పోలీసులు స్థానికులు ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. కావేరి ట్రావెల్స్‌కు చెందిన ఏసీ స్లీపర్ బస్సు శనివారం రాత్రి 9 గంటలకు కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ నుంచి గోవాకి బయలుదేరింది. 9:30కు జెఎన్‌టీయు మెట్రోస్టేషన్‌కు చేరుకుంది. ఇంజన్‌లోంచి మంటలు రావడంతో డ్రైవర్ పక్కకు ఆపేశాడు. ప్రయాణికులు దిగిపోయారు. బస్సు ముందుభాగం లోపల కాలిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో 15మంది ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుదాఘతం లేక ఏసీలో లోపాలు తలెత్తడం ఘటనకు కారణమని భావిస్తున్నారు. డ్రైవర్ అస్వస్థతకు గురికాగా ఆసుపత్రికి తరలించారు.

